


# నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

07 శుక్రవారం ఆగస్టు 2026 పేజీలు: 3


# తెలంగాణ ఏర్పాటే తన జీవిత లక్ష్యంగా కృషి చేసిన ప్రొఫెసర్ జయశంకర్

- **రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**నల్లగొండ-- ఆగస్టు 6 (సత్య నిష్ట)**

తెలంగాణ ఏర్పాటే తన జీవిత లక్ష్యంగా కృషిచేసిన మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. విద్యార్థి దశ నుండి చనిపోయే వరకు తెలంగాణ భావజాలాన్ని ప్రజల్లో నింపి తెలంగాణపైఅవగాహన తీసుకొచ్చిన వ్యక్తి అని, నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన వ్యక్తుల్లో ప్రొఫెసర్ జయశంకర్ ముందు వరుసలో ఉంటారని అన్నారు. ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి సందర్భంగా గురువారం నల్గొండలోని ఇందిరా భవన్లో నిర్వహించిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలలో మంత్రి పాల్గొని ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంతేకాక గద్దర్ వర్ధంతి సందర్భంగా గద్దర్ చిత్రపటానికి కూడా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ కోసమే పుట్టిన వ్యక్తి అని, విద్యార్థి దశనుండే కాకుండా, పదవి విరమణ పొందిన తర్వాత కూడా తెలంగాణ కోసం ఆయన కృషి చేశారని చెప్పారు. నీళ్లు, నిధులు, నియామకాలలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని పలు సందర్భాలలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ తెలంగాణ తెచ్చుకోవాల్సిన అవసరాన్ని తెలియజేశారని తెలిపారు. శ్రీకాంత్ చారి లాంటి అమరుల బలిదానాలు, కొండా లక్ష్మణ్ బాపూజీ వంటి వారి త్యాగాల ఫలితంగా తెలంగాణ వచ్చిందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 70,000 మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చామని, అంతేకాక మరో ఏడు వేల పోలీసు ఉద్యోగాలు నింపన్నట్లు మంత్రి తెలిపారు. అంతేకాక వీలైనంత త్వరలో స్కిల్ యూనివర్సిటీ, ఏటీసీలు, న్యాక్ సెంటర్ ద్వారా మరి కొంత మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయనితెలిపారు. నల్గొండ మున్సిపాలిటీ కార్పొరేషన్ గా ఏర్పాటైన తర్వాత సుమారు 2000 కోట్ల రూపాయలతో పనులు చేపట్టడం జరిగిందని, అవన్నీ పురోగతిలో ఉన్నాయని తెలిపారు. ఆగిపోయిన ఎస్ఎల్ బి సి సొరంగం పనులు కూడా నడుస్తున్నాయని, 700 మీటర్ల పని పూర్తయిందని, ఆగస్టు 2028 నాటికి ఎస్ఎల్బీ సి పూర్తి చేసి దేవరకొండ మొదలుకొని బ్రాహ్మణ వెల్లేముల వరకు అన్ని ప్రాంతాలకు సాగునీరు ఇచ్చి నల్గొండ జిల్లాలోని నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందించి సస్యశ్యామలం చేస్తామని, ఎంత కరువు వచ్చినా శ్రీశైలంలో డెడ్ స్టోరేజీ ఉన్నప్పటికి ఎస్ఎల్బీసీ ద్వారా పంటలకు సాగునీరు అందించే విధంగా డిజైన్ రూపొందించడం జరిగిందని తెలిపారు .ఎస్ఎల్బీసీతో పాటు, తెలంగాణ లోని పాలమూరు-రంగారెడ్డి, ఇతర ప్రాజెక్టులన్నింటిని పూర్తి చేసి తెలంగాణను సస్యశ్యామలం చేసినప్పుడే ప్రొఫెసర్ జయశంకర్ ఆత్మకు శాంతి చేకూరుతుందని తెలిపారు. ప్రపంచం ఉన్నంతవరకు ప్రొఫెసర్ జయశంకర్ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని మంత్రి తెలిపారు. అనంతరం మంత్రి గద్దర్ వర్ధంతిని పురస్కరించుకొని మాట్లాడుతూ తెలంగాణ కోసం కృషి చేసిన వారిలో గద్దర్ ఒకరని, ఆయన తన పాటల ద్వారా తెలంగాణలో ఊరూరా తిరుగుతూ పాటల ద్వారా ప్రజల్లో చైతన్యాన్ని తీసుకువచ్చారని తెలుపుతూ గద్దర్ కు ఘన నివాళులర్పించారు. నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ఆమీర్ అలీ, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, గుమ్మల మోహన్ రెడ్డి ,కార్పొరేటర్లు, తదితరులు ఉన్నారు . అనంతరం మంత్రి ప్రజల నుండి విజ్ఞాపనలు స్వీకరించారు.

# ప్రొఫెసర్ జయశంకర్‌కు నివాళులు అర్పించిన మండల చైర్మన్ గుత్తా



**నల్లగొండ-ఆగస్టు 6 (సత్య నిష్ఠ):**తెలంగాణ సిద్దాంతకర్త కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా శాసనసభ భవనం మెంబర్స్ లాంజ్ లో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, రాష్ట్ర మంత్రి అజాహరుద్దీన్, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు మరియు కౌన్సిల్ సెక్రటరీ డా. వి. నరసింహాచార్యులు, అసెంబ్లీ సెక్రటరీ రేండ్ల తిరుపతి, అధికారులు. తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా జీవించి , తన జీవితాన్ని తెలంగాణ సాధన కోసం త్యాగం చేసిన మహనీయులు ప్రొఫెసర్ జయశంకర్ గారిని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు.


# ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఘన నివాళులు



**సత్య నిష్ఠ :తిరుమలగిరి సాగర్**

తెలంగాణ సిద్ధాంతకర్త, ఆత్మగౌరవ ప్రతీక ఆచార్య జయశంకర్ సార్ ఆశయాలు మన అందరికీ ఎల్లప్పుడూ దిశానిర్దేశం చేస్తాయి. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం పరితపించి, మలి దశ ఉద్యమానికి దిశానిర్దేశం చేసిన భావజాల ముద్దుబిడ్డ ఆచార్య శ్రీ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా రంగుండ్ల గ్రామంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు: శ్రీ అంగోతు గోపాల్ నాయక్ గారులి (సర్పంచ్) శ్రీ ఆంగోత్ బంగారి మనీయా నాయక్ గారు (ఉప సర్పంచ్) శ్రీమతి నీలావతి కోటియా నాయక్ గారు(మాజీ సర్పంచ్) గ్రామ కార్యదర్శి గారు ఓ వార్డు సభ్యులు ఆశా వర్కర్లు ఓ అంగన్‌వాడీ టీచర్లు గ్రామ సిబ్బంది, పెద్దలు మరియు గ్రామ యువత తెలంగాణ సమాజానికి సార్ అందించిన సేవలు, వారి ఆలోచనలు భావితరాలకు నిరంతరం స్ఫూర్తిగా నిలుస్తాయని ఈ సందర్భంగా కొనియాడారు.

## గుడి నిర్మాణానికి 1,00,000 అందజేసిన మాజీ జెడ్పీటీసి తండు సైదులు గౌడ్



**నల్లగొండ-ఆగస్టు 6 (సత్య నిష్ఠ):** తిప్పర్తి మండలంలోని మామిడాల గ్రామపంచాయతీలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ పార్వతి సమేత శ్రీ శేములింగేశ్వర సన్నిధానంలో పాల్గొన్న ఎక్స్ జెడ్పిటిసి చంద్రం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ తండు తండు సైదులు గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గుడి నిర్మాణానికి గతంలో 1,50,000 ఇవ్వడం జరిగింది ఇప్పుడు అడగగానే లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు. శివరాత్రి వరకు కూడా నిర్మాణం కంప్లీట్ చేయాలని మిగతా ఖర్చులు కూడా నేనే భరిస్తానని అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని దేవాలయాలకు బీదవారికి షాది ముబారక్ పెండ్లిలకు కులాలకు మతయాలకు అతీతంగా లక్షలాది రూపాయలు అందించాలని అన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఈ కార్యక్రమంలో శివాలయం ప్రధాన అర్చకులు శ్రీ రామదుగు శ్రీనివాస్ శర్మ గారు పాల్గొన్న మామిడా ల గ్రామ సర్పంచ్ కొత్తపెల్లి సైదులు గారు యాపలగూడెం గ్రామ సర్పంచ్ నక్క జ్యోతి సైదులు గౌడ్ గారు మామిడాల ఉప సర్పంచ్ బొల్లే దు శరత్ బాబు యాపలగూడెం ఉపసర్పంచ్ ముఖిరాల బిక్షం యాదవ్ శివాలయం చైర్మన్ జేరిపోతల శంకర్ గౌడ్ శివాలయం మాజీ చైర్మన్ అంతటి చెన్నకేశవ గౌడ్ మాజీ సర్పంచ ముకిరాల కృష్ణ యాదవ్ మామిడాల ఎస్ఎంసి చైర్మన్ అబ్బగోని చెన్నకేశవ గౌడ్ తిప్పర్తి మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు బొజ్జ ఎల్లయ్య గారు వార్డు మెంబర్లు కొత్తపల్లి రమేష్ దంపతులు టిఆర్ఎస్ పార్టీ మామిడాల యూత్ అధ్యక్షులు అధ్యక్షులు ముగిరాల చెన్నకేశవ యాదవ్ సీనియర్ నాయకులు కుమ్మరి దానియేలు మాజీ ఉపసర్పంచ్ తిరుపతి గౌడ్ శివాలయం కమిటీ ఉప చైర్మన్ గొప గోని నరసయ్య గౌడ్ శివాలయం కమిటీ మెంబర్స్ మారగోని అంజయ్య గౌడ్ నెల్లికంటి యాదగిరి యాదవ్ అబ్బగోని సైదులు గౌడ్ కొల్లు నాగరాజు గౌడ్ వల్లోజు శంకర్ నదురి శీను యాదవ్ శివాలయం ప్రధాన కార్యదర్శి వెన్నమల్ల సైదులు పాల్గొన్నారు.

## ప్రపంచ తల్లిపాల వారోత్సవాల అవగాహన సదస్సు

- కౌన్సిలర్ జ్యోతి శ్రీవిద్య





**సూర్యాపేట (సత్యనిష్ఠ జిల్లా ప్రతినిధి గౌస్)** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని చర్చి కాంపౌండ్ మరియు బై పాస్ రోడ్ అంగన్వాడీ కేంద్రంలలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తల్లులు ,గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కిశోరా బాలికలు మరియు ఏఎల్ఎంసి కమిటీ సభ్యులతోటి తల్లి పాల వారోత్సవాలపై గురువారం ర్యాలీ నిర్వహించారు .అనంతరం అంగన్వాడి కేంద్రంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 35వ , వార్డు కౌన్సిలర్ జ్యోతి శ్రీ విద్యా కర్ణాకర్ హాజరై మాట్లాడుతూ శిశువు జన్మించిన గంటలోపే పిల్లలకు తల్లిపాలు పట్టించాలని, దీని ద్వారా వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, తల్లిపాలు అందించడం ద్వారా శిశువు సంపూర్ణ ఆరోగ్యంతో పెరుగుతారని అన్నారు. ఈకార్యక్రమంలో జమ్మిగడ్డ సెక్టార్ సూపర్వైజర్ .వీరమ్మ, కమిటీ సభ్యులు కళావతి, జాస్మిన్, దనమ్మ , ఫర్జానా బేగం, తల్లులు మౌనిక, తస్లీమా బేగం, శైలజ , జ్యోతి, కె . నవ్య, పి.కవిత, జస్మిత గర్భిణీలు ,బాలింతలు లలిత, సాబ్రిన్ , మహేశ్వరి, అంగన్వాడి టీచర్లు యాతాకుల రుద్రమదేవి, పాల్వాయి లోకేశ్వరి, ఆయా దనమ్మ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జయశంకర్ సార్ జయంతి

- రాష్ట్ర అధ్యక్షుడు మేడి విజయ్ కుమార్



నల్లగొండ- ఆగస్టు 6 (సత్య నిష్ఠ ) తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఈరోజు నల్లగొండలో పంచతత్వ పార్కు వద్ద గల జయశంకర్ సార్ విగ్రహానికి తెలంగాణ మలిదశ ఉద్యమకారుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మేడి విజయ్ కుమార్ ఘనంగా పూలమాలవేసి నివాళులర్పించారు జయశంకర్ సార్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కాలయాపన చేయకుండా వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పని చేసిన ప్రతి ఒక్కరిని తెలంగాణ రాష్ట్ర సాధకులుగా గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని మేడి విజయ్ కుమార్ డిమాండ్ చేశారు వారితో ఎండి ముజీఫ్ దర్శనం భార్గవ్ తదితరులు ఉన్నారు.

# శ్రీ చైతన్య స్టార్ కిడ్స్ పాఠశాలలో ఇన్వెస్టిచర్ కార్యక్రమం



**కోదాడ - ఆగస్టు 6 (సత్యనిష్ఠ),** కోదాడ పట్టణంలో స్థానిక గణేష్ నగర్ శ్రీ చైతన్య స్టార్ కిడ్స్ పాఠశాలలో బ్రాంచ్లో నిర్వహించిన ఇన్వెస్టిచర్ కార్యక్రమం ఎంతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏజీయమ్ మురళీకృష్ణ, ఆర్ఐ దండా వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించు కుని వారు మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. పాఠశాలలో నిర్వహించిన ఇన్వెస్టిచర్ కార్యక్రమం ఎంతో ప్రత్యేకమైనది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థి నాయకులు, హౌస్ కెప్టెన్లు మరియు ఇతర బాధ్యతలను స్వీకరించిన విద్యార్థులు తమ నాయకత్వ ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నారు. పదవి అనేది కేవలం ఒక బ్యాడ్జ్ లేదా హోదా మాత్రమే కాదు. అది ఒక గొప్ప బాధ్యత. ఒక మంచి నాయకుడు ముందు తాను క్రమశిక్షణ పాటించి, తన ప్రవర్తన ద్వారా ఇతరులకు ఆదర్శంగా నిలవాలి. ప్రియమైన విద్యార్థి నాయకులారా, మీపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టు కోవడం మీ బాధ్యత. ప్రతి విద్యార్థిని గౌరవించండి, వారి సమస్యలను అర్థం చేసుకోండి, ఉపాధ్యాయులతో సమన్వయం చేసుకుంటూ పాఠశాల అభివృద్ధి కి కృషి చేయండి. నాయకత్వం అంటే ఆదేశాలు ఇవ్వడం కాదు. సేవ చేయడం, సహకరించడం, బాధ్యతగా వ్యవహరించడం మరియు సరైన నిర్ణయాలు తీసుకోవడం. పాఠశాల విలువలను కాపాడుతూ, క్రమశిక్షణ, నిజాయితీ, సమయపాలన మరియు సేవాభావంతో ముందుకు సాగితే, మీరు మంచి నాయకులుగానే కాకుండా, మంచి పౌరులుగా కూడా ఎదుగుతారు. ఈ బాధ్యతలను స్వీకరించిన ప్రతి విద్యార్థికి నా హృదయపూర్వక అభినందనలు. మీ నాయకత్వం ద్వారా పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వీరారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఝాన్సీ, డీన్ గౌతమ్, ప్రైమరీ ఇన్‌చార్జ్ సుధారాణి, జోనల్ పిఈటి సైదేశ్వరరావు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్సార్ ప్రైమ్ స్కూల్లో ఘనంగా బోనాల వేడుకలు



**కోదాడ - ఆగస్టు 6, (సత్యనిష్ఠ),** పట్టణంలోని ఎస్సార్ ప్రైమ్ స్కూల్లో జోనల్ ఇంచార్జ్ స్నేహ లత ఆధ్వర్యంలో ఘనంగా బోనాల వేడుక లను నిర్వహించారు. ఈ కార్యక్రమం లో స్నేహలత బోనం ఎత్తుకొని విద్యార్థుల కు మంచి భవిష్యత్తు కలగాలని దేవతను కోరు కున్నారు. దేవత ఆశీస్సులతో వర్షాలు బాగా కురిసి పాడి పంటలు బాగా పండాలని దేవతను కోరుకున్నారు. విద్యార్థులకు సంస్కృతి, సాంప్రదాయ విలువలను తెలియజేయడం ఎంతో అవసరం అన్నారు. ప్రిన్సిపల్ పుల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి విషయంపై అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరం అన్నారు. ప్రతి పండుగ మానవతా విలువలను మరియు ఉన్నత విలువలను తెలియ జేస్తాయన్నారు. విద్యార్థుల వేషధారణ అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయుని, ఉపాధ్యా యులు, విద్యార్థిని, విద్యార్థులు ,విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పప్పుల లక్ష్మి మృతి, పలువురి సంతాపం

**ఆమే నిజంగా మహా లక్ష్మి ...**



**కోదాడ - ఆగస్టు 6 (సత్యనిష్ఠ),** నడిగూడెం మండలంలోని కాగిత రామచంద్రపురం గ్రామంలో పప్పుల సాయిలు (లేటు) భార్య పప్పుల లక్ష్మి (66) సంవత్స రాలు గురువారం మృతి చెందింది, ఆమె పప్పుల సాయి లు కుటుంబానికి నిజంగా మహాలక్ష్మి గా భావించ వచ్చు, ఆమె మరణం గ్రామంలో తీవ్ర విషాదం నింపింది. ఆమెకు ఒక కూతురు, నలుగురు కుమారులు, నా పిల్లలు మా మాదిరిగా చదువురాని వాళ్ల లాగా ఉండొద్దు అని తన భర్త వ్యవసాయ కూలీ పనులు చేసి వచ్చిన చిన్నపాటి ఆదాయం లోనే తన కున్న నలుగురు 1, పప్పుల నరసయ్య 2, పప్పుల వెంకటేశ్వర్లు, 3, పప్పుల సుధాకార్ (లేటు), 4, పప్పుల రామారావు, అందరినీ విద్యా వంతులను చేసింది. పోటీ పరీక్షలను ఎదుర్కొన్నేందుకు ఆర్థికంగా మరింత సంపాదన లేక పోవడంతో ఉద్యోగాల భర్తీలో ప్రభుత్వ ఉద్యోగాలు పొందలేక పోయారు. గత పది సంవత్స రాల క్రితం భర్త సాయిలు మరణించిన, పిల్లలందరికీ పెద్ద దిక్కుగా నిలబడింది. అటు సాయిల్ గాని లక్ష్మీ గాని పిల్లల సంపాదన చిల్లి గవ్వ ఆశించకుండానే తమ కున్న తెలివి తేటలతో ఆమె చేసే చిన్నపాటి వ్యాపారం చేసు కుంటూ వారి మీద ఆధార పడకుండా జీవనం కొనసాగించింది. వారి శ్రమతో వచ్చిన ఆదాయం భార్యాభర్తలు సాయిలు, లక్ష్మి, ఆ దంపతుల వృద్ధాప్యాన్ని ఎవరి మీద ఆధారపడకుండా జీవన విధానం అమోఘం, వారిని కీర్తించడంలో అతిశయోక్తి లేదు. ఉన్నదాంట్లో అందరూ అన్యోన్యంగా జీవిస్తున్నప్పటికీ ఆమె మరణం కాలనీలో, గ్రామంలో తీవ్ర విషాదమే నింపింది. మరణ వార్త తెలుసుకున్న శ్రేయోభిలాషులు, బంధువులు, సమస్త ప్రజానీకం తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. విద్యా వంతులు, మేధావులు పలు రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సంతాపం వ్యక్తం చేశారు. ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# మరణించిన ఉపాధ్యాయుడు అఫ్జల్ కుటుంబానికి రూ.67,000 ఆర్థిక సహాయం



**నల్లగొండ,ఆగస్టు 6 (సత్య నిష్ఠ)** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఉర్దూ మీడియం ప్రభుత్వ ఉపాధ్యాయుడు మహమ్మద్ అఫ్జల్ కుటుంబ సభ్యులకు అండగా నిలుస్తూ టీఎస్పీటీఏ ఉర్దూ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఉర్దూ మీడియం ఉపాధ్యా యుల నుంచి సేకరించినరూ.67,000 నగదు విరాళాన్ని జమ్మేతుల్ ఉలుమాయే హింద్ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా ఎహ్సానుద్దీన్ ఖాస్మీ చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మౌలానా ఎహ్సానుద్దీన్ ఖాస్మీ మాట్లాడుతూ, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక, మానవీయ బాధ్యత అని పేర్కొన్నారు. కష్టకాలంలో ఒకరికి ఒకరు అండగా నిలవడం ద్వారా సమాజంలో ఐక్యత, సోదరభావం మరింత బలోపేతం అవుతాయని అన్నారు. మహమ్మద్ అఫ్జల్ కుటుంబం ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను గుర్తించి ఉదారంగా విరాళాలు అందించిన ఉర్దూ మీడియం ఉపాధ్యాయులందరినీ ఆయన హృదయపూర్వకంగా అభినందించారు. ఈ సహాయం ఆ కుటుంబానికి కొంతైనా ఊరటనిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లిమౌలానా అక్బర్, టీఎస్పీటీఏ జిల్లా అధ్యక్షులు ఎం.ఏ.గఫూర్, ప్రధాన కార్యదర్శి ఎం.డి. షాహిన్ తయ్యబ్,ఉర్దూ ఉపాధ్యాయులు హుసాముద్దీన్, బియభాని, అయూబ్ ఖాన్, బషారత్ అలీబఖర్, జలాల్ తదితరులు పాల్గొన్నారు. టీఎస్పీటీఏ ఉర్దూ ఉపాధ్యాయ సంఘం చేపట్టిన ఈ మానవతా కార్యక్రమాన్ని పలువురు ఉపాధ్యాయులు, విద్యావేత్తలు అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

# కాగిత రామచంద్రపురం గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు



**కోదాడ – ఆగస్టు 6 (సత్యనిష్ఠ),** నడిగూడెం మండలంలోని కాగిత రామచంద్రపురం గ్రామంలో తల్లి పాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు కాంగ్రెస్ ఆధ్వర్యం లో, తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఆరోగ్యకర సమాజం నిర్మించాలని సంకల్పించింది. గ్రామంలో 1, అంగన్వాడి కేంద్రం ద్వారా (కార్యకర్త) ఉపాధ్యాయు రాలు దోనపాటి ప్రమీల, అంగన వాడి 2, కేంద్రం ద్వారా అలుగుబెల్లి లక్ష్మి , రెండు సెంటర్ల లో, తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్ర మాన్ని ఉద్దేశించి గ్రామ సర్పంచ్ చక్రాల ఉమా పిచ్చయ్య, మండల వైద్యాధికారి రమేష్ బాబు మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యతను తెలియజేస్తూ ప్రతి సంవత్సరం ఆగస్టు 1వ తారీకు నుండి 7వ తారీఖు వరకు వారోత్సవాలు జరుగు తాయని, ప్రతి తల్లి బిడ్డ పుట్టగానే గంటలోపే పాలు ఇవ్వడం వల్ల బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని ముర్రుపాలు బంగారం కంటే విలువైనవని తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష అన్నారు. అందువల్ల బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, తల్లితో శాశ్వత ప్రభుత్వం అందించే ఒకటి నుండి మూడు సంవత్సరాల పిల్లలకు బాలామృతం ఎనిమిది గుడ్లు పంపిణీని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆ విధంగా బాల్యం నుండి విడదీయరాని బంధం ఏర్పడు తుందనీ తెలిపారు. అలాగే బాలింతలు సమతుల్య పోషకా ఆహారం తీసు కుంటేనే శిశువులకు తగిన పోషకాలు అందుతాయని వివరించారు. ఈ యొక్క కార్యక్రమంలో సూపర్వైజర్ విజయ్, జిల్లా పరిషత్ మరియు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొల్లు నాగేశ్వరరావు, సైదులు, ఉపాధ్యాయులు డి ప్రమీల, ఏ లక్ష్మి , స్థానిక వైద్య సిబ్బంది మహేశ్వరి, అల్లాడి పద్మ , ఆశా కార్యకర్తలు అలుగుబెల్లి ధనలక్ష్మి , నీలకంఠ ఉమ, ముదిరెడ్డి కళ్యాణి, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ యొక్క కార్యక్రమం నియోజక వర్గ వ్యాప్తంగా పండుగ వాతావరణం లో అన్ని మండల కేంద్రాల తో పాటు, గ్రామాలలో విస్తృతంగా నిర్వహించారు.

# మాదిగ లాయర్స్ ఫెడరేషన్ జిల్లా నూతన కమిటీ ప్రకటన



**నల్లగొండ --ఆగస్టు 6 (సత్యనిష్ఠ):** మాదిగ లాయర్స్ ఫెడరేషన్ రాష్ట్ర విస్తరణ కార్యక్రమంలో భాగంగా నల్లగొండ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా నియమించినట్లు మాదిగ లాయర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు శ్రీ వీరదాసు వెంకటరత్నం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో రాజ్యాధికారమే లక్ష్యంగా సామాజిక న్యాయ సాధన కోసం మాదిగ సమాజం ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మాదిగ లాయర్స్ ఫెడరేషన్ను రాష్ట్రంలోని ప్రతి జిల్లా, నియోజకవర్గం, మండల స్థాయికి విస్తరించి, న్యాయవాదులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి సంస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అలాగే, రాజ్యాంగ పరిరక్షణ, ఎస్సీ హక్కుల సాధన, సామాజిక న్యాయం, యువ న్యాయవాదుల అభివృద్ధి మరియు మాదిగ సమాజ సమస్యల పరిష్కారంలో మాదిగ లాయర్స్ ఫెడరేషన్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. నూతనంగా ఎన్నికైన నల్లగొండ జిల్లా కమిటీ సభ్యులందరికీ అభినందనలు తెలియజేస్తూ, సంస్థ ఆశయాలకు అనుగుణంగా నిబద్ధతతో పనిచేసి జిల్లాలో సంస్థను బలోపేతం చేయాలని సూచించారు.

నల్లగొండ జిల్లా నూతన కమిటీ: జిల్లా అధ్యక్షులు–చేదుకుపల్లి గోపాల్ అధికార ప్రతినిధి–మామిడి ప్రేమిల పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో రాజ్యాధికార సాధన కోసం ప్రతి మాదిగ న్యాయవాది మాదిగ లాయర్స్ ఫెడరేషన్ పటిష్టతకు కృషి చేయాలని, సమాజ హక్కుల పరిరక్షణలో ముందుండాలని జాతీయ అధ్యక్షులు వీరదాసు వెంకటరత్నం పిలుపునిచ్చారు.



# తెలంగాణ ఫుట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడా దుస్తులు పంపిణీ

**సూర్యాపేట-- ఆగస్టు 6 (సత్యనిష్ఠ):** సూర్యాపేట జిల్లా నాగారం మండలం డి .కొత్తపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ హెడ్మాస్టర్ శ్రీమతి జానకి రమావత్ ద్వారా 2026 వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొన్న ఫుట్బాల్ క్రీడాకారులకు స్పోర్ట్స్ డ్రెస్సులు మరియు కోచ్ బెల్లి రాజు కు స్పోర్ట్స్ షూస్ అందజేయడం జరిగిందని ఉమ్మడి నల్గొండ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొమ్మపాల గిరిబాబు తెలిపారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ జానకి మాట్లాడుతూ అసోసియేషన్ అందిస్తున్న సహకారాన్ని తీసుకొని క్రీడాకారులు నిరంతరం క్రమశిక్షణతో సాధన చేస్తూ మంచి క్రీడాకారులుగా తయారు కావాలని సూచించారు.

# అలుగుబెల్లి వెంకటరెడ్డికి నివాళులు అర్పించిన మంత్రి కోమటిరెడ్డి



**నల్లగొండ–ఆగస్టు 6 (సత్య నిష్ఠ )** నల్లగొండలోని మాజీ కౌన్సిలర్ అలుగుబెల్లి వనజాత భర్త, పులిమామిడి మాజీ సర్పంచ్ అలుగుబెల్లి వెంకట్ రెడ్డి దశదిన కర్మ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# తెలంగాణ ఏర్పాటే తన జీవిత లక్ష్యంగా కృషి చేసిన ప్రొఫెసర్ జయశంకర్

- **రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**నల్లగొండ-ఆగస్టు 6 (సత్య నిష్ఠ)**

తెలంగాణ ఏర్పాటే తన జీవిత లక్ష్యంగా కృషిచేసిన మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. విద్యార్థి దశ నుండి చనిపోయే వరకు తెలంగాణ భావజాలాన్ని ప్రజల్లో నింపి తెలంగాణపై అవగాహన తీసుకొచ్చిన వ్యక్తి అని, నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన వ్యక్తుల్లో ప్రొఫెసర్ జయశంకర్ ముందు వరుసలో ఉంటారని అన్నారు. ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి సందర్భంగా గురువారం నల్గొండలోని ఇందిరా భవన్లో నిర్వహించిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలలో మంత్రి పాల్గొని ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంతేకాక గద్దర్ వర్ధంతి సందర్భంగా గద్దర్ చిత్రపటానికి కూడా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ కోసమే పుట్టిన వ్యక్తి అని, విద్యార్థి దశనుండే కాకుండా, పదవి విరమణ పొందిన తర్వాత కూడా తెలంగాణ కోసం ఆయన కృషి చేశారని చెప్పారు. నీళ్లు, నిధులు, నియామకాల లో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని పలు సందర్భాలలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ తెలంగాణ తెచ్చుకోవాల్సిన అవసరాన్ని తెలియజేశారని తెలిపారు. శ్రీకాంత్ చారి లాంటి అమరుల బలిదానాలు, కొండా లక్ష్మణ్ బాపూజీ వంటి వారి త్యాగాల ఫలితంగా తెలంగాణ వచ్చిందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 70,000 మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చామని, అంతేకాక మరో ఏడు వేల పోలీసు ఉద్యోగాలు నింపనున్నట్లు మంత్రి తెలిపారు. అంతేకాక వీలైనంత త్వరలో స్కిల్ యూనివర్సిటీ, ఏటీసీలు, న్యాక్ సెంటర్ ద్వారా మరి కొంత మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయని తెలిపారు. నల్గొండ మున్సిపాలిటీ కార్పొరేషన్ గా ఏర్పాటైన తర్వాత సుమారు 2000 కోట్ల రూపాయలతో పనులు చేపట్టడం జరిగిందని, అవన్నీ పురోగతిలో ఉన్నాయని తెలిపారు. ఆగిపోయిన ఎస్ఎల్ బి సి సొరంగం పనులు కూడా నడుస్తున్నాయని, 700 మీటర్ల పని పూర్తయిందని, ఆగస్టు 2028 నాటికి ఎస్ఎల్బీ సి పూర్తి చేసి దేవరకొండ మొదలుకొని బ్రాహ్మణ వెల్లేముల వరకు అన్ని ప్రాంతాలకు సాగునీరు ఇచ్చి నల్గొండ జిల్లాలోని నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందించి సస్యశ్యామలం చేస్తామని, ఎంత కరువు వచ్చినా శ్రీశైలంలో డెడ్ స్టోరేజీ ఉన్నప్పటికి ఎస్ఎల్బీసీ ద్వారా పంటలకు సాగునీరు అందించే విధంగా డిజైన్ రూపొందించడం జరిగిందని తెలిపారు .ఎస్ఎల్బీసీ తో పాటు, తెలంగాణ లోని పాలమూరు-రంగారెడ్డి, ఇతర ప్రాజెక్టులన్నింటిని పూర్తిచేసి తెలంగాణను సస్యశ్యామలం చేసినప్పుడే ప్రొఫెసర్ జయశంకర్ ఆత్మకు శాంతి చేకూరుతుందని తెలిపారు. ప్రపంచం ఉన్నంతవరకు ప్రొఫెసర్ జయశంకర్ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని మంత్రి తెలిపారు. అనంతరం మంత్రి గద్దర్ వర్ధంతిని పురస్కరించుకొని మాట్లాడుతూ తెలంగాణ కోసం కృషి చేసిన వారిలో గద్దర్ ఒకరని, ఆయన తన పాటల ద్వారా తెలంగాణలో ఊరూరా తిరుగుతూ పాటల ద్వారా ప్రజల్లో చైతన్యాన్ని తీసుకువచ్చారని తెలుపుతూ గద్దర్ కు ఘన నివాళు లర్పించారు. నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, గుమ్మల మోహన్ రెడ్డి ,కార్పొరేటర్లు, తదితరులు ఉన్నారు. అనంతరం మంత్రి ప్రజల నుండి విజ్ఞాపనలు స్వీకరించారు.

# బ్రాహ్మణ ఉద్యమకారుల వేదిక ఆధ్వర్యంలో జయశంకర్ జయంతి

- **పాల్గొన్న పోచంపల్లి రమణారావు**

**నల్లగొండ-ఆగస్టు 6(సత్య నిష్ఠ)**



తెలంగాణ కోసం అహర్నిశలు స్వప్నించి తన అంతిమ శ్వాస వరకు తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో ఆహర హం కృషి చేసినటువంటి మహాత్ముడు విద్యావేత్త తెలంగాణ దర్శనికుడు అయినటువంటి ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి ఉత్సవాలు తెలంగాణ బ్రాహ్మణ ఉద్యమకారుల వేదిక ఆధ్వర్యంలో పోచంపల్లి రమణా రావు సారధ్యంలో నల్గొండ పట్టణంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ బ్రాహ్మణ ఉద్యమకారుల వేదిక వేదిక పక్షాన రమణారావు మాట్లాడుతూ జయశం కర్ చేసిన త్యాగం మరువలేనిదని వారి చరిత్ర తెలంగాణలో ఉన్న ప్రతి యువత కచ్చితంగా తెలుసుకోవాలని వారు మార్గంలో నడవడం మనందరికి కర్తవ్యం అని ఇడ్లీ సాంబార్ గో బ్యాక్ ఉద్యమం నుండి మొదలు పెడితే ముల్కీ ఉద్యమాలు నుండి మొదలు పెడితే మలి దశ తెలంగాణ పోరాటం వరకు కూడా నిస్వార్ధంగా మన స్వరాష్ట్ర ఆకాంక్ష కోసం పనిచేసినటువంటి త్యాగజీవి ప్రొఫెసర్ జయశంకర్ గారిని కొనియాడారు. వారి ఆశయ సాధన అయినటువంటి తెలంగాణ నీళ్లు నిధులు నియామకాలు మన రాష్ట్రం ఏర్పడి 12 ఏళ్లు అయినా కూడా ఇంకా మనకి పూర్తిగా దక్కకపోవడం బాధాకరం. మరి ముఖ్యంగా ఈ మధ్యలో మళ్లీ సీమాంధ్ర పెత్తందారులు వారి రియల్ ఎస్టేట్ వ్యాపారాల కోసం ప్రభుత్వ పదవులు తీసుకుని తెలంగాణ అస్తిత్వాన్ని నాశనం చేసే పరిస్థితిలో ఏర్పడుతున్నాయి దీనిపట్ల తెలంగాణ సమాజం మొత్తం నిరంతరం మేల్కొని ఉండాలి అని తెలంగాణకి సంబంధించి నటువంటి భూమి పుత్రులకే తెలంగాణ రాష్ట్ర ఫలాలు దక్కాలి అని పోచంపల్లి రమణ రావు నొక్కి వక్కాణించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ బ్రాహ్మణ ఉద్యమకారుడు శ్రీదేవులపల్లి రంగారావు , దేవులపల్లి అశోక్ కుమార్, కాకరపట్ల రామారావు, పసునూరి సురేష్ కుమార్, గుండమ్మ రాజు ప్రకాష్ పాల్గొన్నారు.

# జయశంకర్ జీవితం తెలంగాణకు స్ఫూర్తిదాయకం

- **జిల్లా అదనపు కలెక్టర్ , జిల్లా పరిషత్**
- **సిఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి**

**నల్లగొండ-ఏప్రిల్ 6 (సత్య నిష్ఠ)**



నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షలకు ప్రతీకగా నిలిచిన ప్రొఫెసర్ జయశంకర్ గారి జీవితం తెలంగాణకు స్ఫూర్తిదాయకమని నల్గొండ జిల్లా అదనపు కలెక్టర్ మరియు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఎన్ ప్రేమ్ కరణ్ రెడ్డి అన్నారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో గురువారం ప్రొఫెసర్ జయశంకర్ గారి జయంతి సందర్భంగా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి జిల్లా పరిషత్ కార్యాలయ సిబ్బందితో కలిసి నివాళులర్పించి అనంతరం మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఏకైక ధ్యేయంగా భావించి జీవితాంతం ఒకే లక్ష్యంతో జీవించిన మహనీయులు జయశంకర్ గారిని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆంధ్రపాలక వర్గాల ఆధిపత్యానికి వ్యతిరేకంగా ఈ ప్రాంత ప్రజల తరపున పోరాడి ఎంత రెచ్చగొట్టినా మానసికంగా వేధించిన సంయమనం పాటించి రాష్ట్ర సాధన కోసం ఎంతగానో కృషి చేశారు. తెలంగాణ రాష్ట్రం ఎందుకు కావాలి అని వేలాది సభల్లో సమావేశాల్లో ప్రజలను చైతన్యవంతులను చేసి ఉద్యమానికి ప్రేరణగా నిలిచారన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యంగా నిధులు నీళ్లు నియామకాలు విషయంలో జరిగిన అన్యాయాలపై ప్రజలను చైతన్యవం తులు చేసి మన రాష్ట్ర సంపదను ఆంధ్ర పాలకులు ఏ విధంగా దోచుకున్నారో తెలంగాణ ఉద్యమంలో వివరిస్తూ ప్రజలను చైతన్యవంతులు చేశారన్నారు. పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్లో ఇన్ని రంగాల్లో ప్రమోషన్ల ప్రక్రియ కొనసాగు తుండడం అనేది తెలంగాణ రాష్ట్ర సహకారంతోనే సాధ్యమైందన్నారు. శ్రీశైల సొరంగ మార్గం పనులు పూర్తయితే నల్గొండ జిల్లా సస్యశ్యామలంగా మారుతుందన్నారు. ప్రతి సంవత్సరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జయశంకర్ గారి జయంతి వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించడం తెలంగాణ ప్రజలకు గర్వకారణం అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ గారి రచనలు ప్రసంగాలు ఇంటర్వ్యూలతో తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా ఉండిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఓజా డిప్యూటీ సీఈఓ ఆర్. అలివేలు మంగమ్మ నల్లగొండ జిల్లా పరిషత్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కొప్పు రాంబాబు, జిల్లా పరిషత్ పర్యవేక్షకులు సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ చారి, సీనియర్ అసిస్టెంట్లు హరినాథ్, ప్రవీణ్, విజయ్,శోభ,విజయ భాస్కర్ రెడ్డి, ప్రకాష్, మైనార్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎండి గులాం రబ్బాని, రేణుక, రేఖ, భాగ్యలత తో పాటు ఇతర జిల్లా పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మైనార్టీల హామీలు అమలు చేయాలి

**నల్గొండ-ఆగస్టు 6 (సత్యనిష్ఠ ):**



తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సమయంలో మైనారిటీలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని జమియత్ ఉలేమా ఎ హింద్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మౌలానా షా సయ్యద్ ఎహ్సానుద్దీన్ రషాదీ ఖాస్మి డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని దారుల్ఉలూమ్లో మీడియా సమావేశంలో మాట్లాడారు. 2023 ఎన్నికల మేనిఫెస్టోలో । కాంగ్రెస్ ప్రకటించిన మైనారిటీ సంక్షేమ హామీలను ఆలస్యం చేయకుండా అమలు చేయాలని కోరారు. ఆనాటి హామీలను నెరవేర్చకుండా మైనారిటీలపై సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని ఎద్దేవా । చేశారు. మైనారిటీ ఉప ప్రణాళికను అమలు చేసి, మైనారిటీల కోసం ప్రకటించిన - రూ.4వేల కోట్ల బడ్జెట్ను పారదర్శకంగా వినియోగించాలని విజ్ఞప్తి చేశారు. ఇమామ్లు, ముఅజ్జిన్ల గౌరవ వేతనాలను పెంచి సకాలంలో చెల్లించడంతో పాటు, వక్ఫ్ ఆస్తుల రక్షణకు కఠిన చర్యలు తీసుకుని వక్ఫ్ బోర్డును బలోపేతం చేయాలని కోరారు. ఉర్దూ ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయాలని, మైనారిటీ విద్యార్థులకు స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్మెంట్, విదేశీ విద్యా సహాయం, కోచింగ్, హాస్టల్ సౌకర్యాలు, రాయితీ రుణాలను పునరుద్ధరించాలని సూచించారు. ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్ బకాయిలు వెంటనే విడుదల చేసి కళాశాలలకు నిధులు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జమియత్ ఉలేమా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మౌలానా మఖూమ్, గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ హఫీజ్ ఖాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి మౌలానా అక్బర్ ఖాన్, జిల్లా కార్యదర్శి హాఫిజ్ ఫుర్ఖాన్, ముఫ్తా రియాజ్, మౌలానా జుబైర్, మౌలానా హుస్సేన్, మౌలానా సామీ, ముఫ్తీ ఉమర్, హాఫిజ్ మతీన్, ముఫ్తీ సోహైల్, హాఫిజ్ హబీబ్, మౌలానా ఫిరాసత్, ఫైసల్, ముఫ్తీ హుస్, హాఫిజ్ షంషుద్దీన్, ముఫ్తీ కలీమ్, మౌలానా అతా ఉర్ రహ్మాన్, మౌలానా ఫారూక్, జానీ, బాబా పాల్గొన్నారు.